విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

● ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతికుమార్



మాట్లాడుతున్న క్రాంతి కుమార్

వనస్థలిపురం, జూలై 22(ఆంధ్ర జ్యోతి): వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం(నేడు) రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చెయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం వనస్థలిపురంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్‌మెంట్ నిధులు విడుదల చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకరావాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలని, పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను ఇవ్వాలన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

'ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి'

చంపాపేట, జూలై 22(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు పేర్కొన్నారు. హస్తినాపురం చౌరస్తాలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎస్‌టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్‌కుమార్‌తో కలిసి చెన్నోజు శ్రీనివాసులు మాట్లాడారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లను ఆన్‌లైన్ చేస్తామని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారని, కానీ, యథావిధిగా కళాశాలల్లో వేలకోట్ల దందా నడుస్తుందన్నారు. కళాశాలలపై ఐటీ, ఈడీ దాడులు నిర్వహించి డొనేషన్ల దోపిడిని అరికట్టాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలలకు ఒకే తరహా ప్రమాణాలు, ఒకే తరహా ఫీజు విధానం అమలు చేయాలని శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యోగేష్‌యాదవ్, బచ్చు రామకృష్ణ, నాంపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



హైడ్రా సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

పార్కు స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు

వనస్థలిపురం, జూలై 22(ఆంధ్రజ్యోతి): కాలనీకి చెందిన పార్కు స్థలాన్ని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. వనస్థలిపురం డివిజన్ ఇంజనీర్స్ కాలనీలో పార్కు కోసం హుడా లేఅవుట్‌లో కేటాయించిన 1300 గజాల స్థలాన్ని కాలనీకి చెందిన కొంతమంది కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని స్థానికులు కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి, హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి, హైడ్రా సిబ్బందితో కలిసి పార్కు స్థలాన్ని పరిశీలించి, ఫెన్సింగ్ పనులు చేపట్టారు. దీంతో కాలనీవాసులు కార్పొరేటర్‌తో పాటు హైడ్రా సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ పాపిశెట్టి, శ్రీకాంత్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, హరిందర్ రెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలి'

హయత్‌నగర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని 24 వార్డులలో స్వచ్ఛ కార్యక్రమాలను నిర్వహించారు. తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. పబ్లిక్ టాయిలెట్‌లను శుభ్రం చేయించారు. భువన్ సర్వేలో భాగంగా వ్యాపార సముదాయాలను గుర్తించి ట్యాక్సులను వేశారు. చెత్తను ఆటోలో వేయకుండా ఇష్టానుసారం పరిసరాలలో వేసే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇప్పించారు. చెత్త కుప్పలను క్లీన్ చేయించి అక్కడ ముగ్గులు వేయించారు. అడ్డగోలుగా చెత్తను వేసే ప్రాంతాల్లో జరిమానా బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డంపింగ్ కేంద్రం వద్ద మాత్రమే చెత్తను వేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం విధిగా ట్యాక్సులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



రేణుకా ఎల్లమ్మ కల్యాణానికి హాజరైన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

ఘనంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం

హయత్‌నగర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలోని రేణుకా ఎల్లమ్మదేవి కల్యాణోత్సవం మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు బోనాలు సమర్పించారు. హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు రవీందర్, స్వామి, ఎల్లప్ప, భూషనం, కృష్ణ, శ్రీధర్, సత్యనారాయణ, నర్సింగ్‌రావు, నరసింహగౌడ్, మార్కండేయతో పాటు పలువురు పాల్గొన్నారు.

'ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి'

చంపాపేట, జూలై 22(ఆంధ్రజ్యోతి): చరిత్రాత్మకమైన కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆలయ చైర్మన్ ఇ.సత్యనారాయణరెడ్డి కోరారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హనుమాన్ దేవస్థానంలో మంగళవారం కర్మన్‌ఘాట్‌కు చెందిన దాత సోమలింగంగౌడ్ సహకారంతో 1.2లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి వివిధ ప్రాంతాలకు తాగునీరు సరఫరా కోసం పైపులైన్ నిర్మాణ పనులకు దాతతో కలిసి చైర్మన్, ధర్మకర్తలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దాత సోమలింగం దంపతులను ఆలయ పండితులు, అర్చకులు ఆశీర్వచనం అందించి స్వామి వారి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఎనుముల రవీందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, దిండు ప్రవీణ్‌గౌడ్, నాగరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, సింగంశెట్టి శ్రీనివాస్, తోకటి కిరణ్‌కుమార్, సంతోష్‌కుమార్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

క్రెడిట్ కార్డు ఇస్తామంటూ రూ. లక్ష స్వాహా

కొత్తపేట, జూలై 22(ఆంధ్రజ్యోతి): క్రెడిట్ కార్డు ఇస్తామంటూ ఓ మెకానికల్ ఇంజినీర్ నుంచి సైబర్ నేరగాళ్లు రూ. లక్ష దోచుకున్నారు. ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... హస్తినాపురంలో ఉండే ఇంటూరి సాయిదీప్ (24) మెకానికల్ ఇంజినీరుగా పని చేస్తున్నాడు. ఈ నెల 16న రాత్రి 10:50 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు అతడికి వాట్సాప్ కాల్ చేసి 'మీకు క్రెడిట్ కార్డు మంజూరయ్యింది.. కేవైసీ ప్రాసెస్ కోసం స్క్రీన్ షేరింగ్ ఆన్ చేయి' అని చెప్పారు. వాళ్ళు చెప్పినట్లు అతడు స్క్రీన్ షేరింగ్ ఆన్ చేశాడు. అంతే కొన్ని క్షణాల్లో అతడికి ఓటీపీ మెసేజీ రావడంతో పాటు అతడి ఖాతా నుంచి రూ. లక్ష బదిలీ అయినట్లు మేసేజ్ వచ్చింది. బాధితుడు వెంటనే సైబర్ క్రైం టోల్ ఫ్రీ నెం. 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. మంగళవారం అతడు ఎల్బీనగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేసి, వివరాలు అందజేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఘటాల ఊరేగింపు

సైదాబాద్, జూలై 22(ఆంధ్రజ్యోతి): శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు సైదాబాద్‌లో ఘటాల ఊరేగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్లు కొత్తకాపు అరుణారెడ్డి, జంగం శ్వేతా మధుకర్‌రెడ్డి, బీజేపీ నేతలు మాధవీలత, చీకోటి ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ నేత సామ సుందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేసి, వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించిన సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్, ఏసీపీలు సోము వెంకట్‌రెడ్డి, సుఖ్‌దేవ్‌సింగ్, సైదాబాద్, మాదన్నపేట, ఐఎస్‌సదన్ ఇన్‌స్పెక్టర్లను అసోసియేషన్ సభ్యులు సన్మానించారు.

మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

బోనాల వేడుకలు ముగింపులో భాగంగా శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సైదాబాద్ శివాజీ చౌక్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, అధ్యక్షుడు కె.మల్లేశ్, కార్యనిర్వహక అధ్యక్షుడు కడారి రాంకుమార్, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్‌చందర్జీ, ఉపాధ్యక్షులు సహదేవ్‌యాదవ్, పాల్గొన్నారు.



స్వాగత వేదికపై బీజేపీ నేత మాధవీలత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ సుభాష్‌చందర్జీ, సహదేవ్ యాదవ్, తదితరులు



శివాజీ చౌక్ వద్ద అన్నదానం చేస్తున్న శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు



ముసారాంబాగ్‌లోని శ్రీదుర్గా రాజరాజేశ్వరీ ఆలయంలో కార్పొరేటర్ బొక్క, భాగ్యలక్ష్మీరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి, కార్యదర్శి కాటేపల్లి రాజేశ్వర్
- చాదర్‌ఘాట్, జూలై 22(ఆంధ్రజ్యోతి)



ఫలహారం బండి ఊరేగింపులో బీఆర్ఎస్ యువనాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న నిర్వాహకులు

ఘనంగా ఫలహారం బండ్ల ఊరేగింపు

మన్సూరాబాద్, జూలై 22(ఆంధ్రజ్యోతి): బోనాల పండుగను పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని గ్రామ దేవతల ఆలయాల వద్ద సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఫలహారం బండ్ల, ఘటాల ఊరేగింపులను ఘనంగా నిర్వహించారు. పెద్దచెరువు వద్ద గల బీరప్ప ఆలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో, యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనం, కామునికంతలో పాతూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో, ప్రెస్‌కాలనీలో ఉప్పలపల్లి శివ, వారి మిత్రుల ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపులను నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో బీఆర్ఎస్ యువ నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు పోచబోయిన జగదీష్ యాదవ్, తదితరులు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మీర్‌పేట్ కార్పొరేషన్‌లో..



ఘటాల ఊరేగింపులో పాల్గొన్న కామేశ్‌రెడ్డి, తదితరులు

సరూర్‌నగర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ కమలానగర్ కాలనీలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అమ్మవార్ల ఘటాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘటాలను ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లి అక్కడ ఉన్న చెట్టుకు కట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మీర్‌పేట అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిద్దాల భరత్, మాదరి రమేశ్, వంశీ, చిన్నా, రాము, సాయి, స్వామి, అశోక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బోనాల జాతరలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ఖిల్లా మైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఎల్‌బీనగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్‌కాలనీ మహిళా మండలి, కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతరలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ఖిల్లా మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నాయకులు గొడుగు శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్, కొండ్ర శ్రీనివాస్, ఊర్మిళ, లింగస్వామి గౌడ్, పుష్పలతరెడ్డి, దయాకర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్‌కు ఘన నివాళి

సరూర్‌నగర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీనీయర్ నాయకులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల కమ్యూనిస్టు నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంగళవారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ చౌరస్తాలో సీఐటీయూ బాలాపూర్ మండల కమిటీ అధ్యక్షుడు బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ, సీఐటీయూ నాయకులు కె.నర్సింహ, ప్రకాశ్‌రెడ్డి, యాదగిరిచారి, శేఖర్‌యాదవ్, వీరయ్య, నర్సింహ, శంకరయ్య, నిరంజన్, మోహన్, విజయ్, మధు, వెంకయ్య, మల్లికార్జున్, లక్ష్మీ, బస్సీ, అనూరాధ పాల్గొన్నారు.



అచ్యుతానందన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నేతలు



బాలాపూర్ చౌరస్తాలో అచ్యుతానందన్ ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న దాసరి బాబు, తదితరులు

వనస్థలిపురం రైతుబజార్ వద్ద..

వనస్థలిపురం, జూలై 22(ఆంధ్రజ్యోతి): కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ మృతిచెందిన నేపథ్యంలో మంగళవారం వనస్థలిపురం రైతుబజార్ వద్ద సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎల్లయ్య, కాశయ్య, భారతమ్మ, వరలక్ష్మీ, రాధమ్మ, గంగమ్మ, రేణుక, జ్యోతి పాల్గొన్నారు.

అర్హులందరికీ కల్యాణలక్ష్మి, షాదీముబారక్



లబ్ధిదారులతో బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవి, తదితరులు

సరూర్‌నగర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందజేస్తుందని బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవి తెలిపారు. మండల పరిధిలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మునిసిపాలిటీకి చెందిన 76 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్‌రెడ్డి, ఆర్ఐ జమీల్‌తో కలిసి తహసీల్దార్ పంపిణీ చేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి హాజరుకావాల్సి ఉండగా చివరి క్షణంలో ఎమ్మెల్యే ప్రొగ్రామ్ రద్దు కావడంతో అటు అధికారులతో పాటు లబ్ధిదారులు నిరాశకు గురయ్యారు.

వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించండి

● సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి

మన్సూరాబాద్, జూలై 22(ఆంధ్రజ్యోతి): వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. జీహెచ్‌ఎంసీ వైఖరిని ఖండిస్తూ మంగళవారం బాధిత వీధి వ్యాపారులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ జోనల్, సర్కిల్ కార్యాలయాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ నాగోల్ డివిజన్ మత్తుగూడలో వీధి వ్యాపార సముదాయాలను జీహెచ్‌ఎంసీ అధికారులు ధ్వంసం చేసి ఇబ్బందులు పెట్టడం సరికాదని అన్నారు. రాజీవ్ స్వగృహకల్పలో నివాసముంటున్న వారు సైతం వీధి వ్యాపారాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. వీధి వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా జీహెచ్‌ఎంసీ చొరవ తీసుకోవడంతో పాటు వారికి గుర్తింపు కార్డులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్, హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ వంశీకృష్ణను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.వీరయ్య, నాయకులు ఎరుపుల యాదయ్య, కొత్త సైదులు, ఖమ్మంశెట్టి సురేష్‌రావు, బుట్టా కృష్ణ, ఎం.లావణ్య, కె.అనిత, కె.సుజాత, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

● బేగంపేట టీటీఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్

చాదర్‌ఘాట్, జూలై 22(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరి బాధ్యత అని బేగంపేట టీటీఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ అన్నారు. మంగళవారం ఆర్టీసీ దిల్‌సుఖ్‌నగర్ డిపోలో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్, మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ టి.అశోక్‌కుమార్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం మాదవి, దిల్‌సుఖ్‌నగర్ డిపో మేనేజర్ సమత తదితరులు పాల్గొన్నారు.



శైలజకు డాక్టరేట్ అందజేస్తున్న ఓయూ ఓరియంటల్ తెలుగు విభాగం డీన్ రాజరత్నం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం

శైలజకు ఓయూ డాక్టరేట్

మన్సూరాబాద్, జూలై 22(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సామాజిక సేవకురాలు, రక్తదాత, బ్లడ్ అండ్ ఆర్గాన్ డోనర్ సొసైటీ సభ్యురాలు తిప్పిని శైలజకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ లభించింది. ఓయూ ఓరియంటల్ తెలుగు విభాగం, పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో కసిరెడ్డి సాహిత్యంలో తిప్పని శైలజ 'జాతీయ వాదం-ఒక సమగ్ర పరిశీలన' అనే పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఈ గ్రంథానికి గాను శైలజకు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ కాశీం, ఓరియంటల్ తెలుగు విభాగం డీన్ డాక్టర్ రాజరత్నం కలిసి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రిన్సిపాల్ డాక్టర్ సిల్మానాయక్, ఓరియంటల్ విభాగం బీఓఎస్ చైర్మన్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ లలితతో పాటు శైలజ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆమెను అభినందించారు.